క్లుప్తంగా...

రక్తదానం ప్రాణదానంతో సమానం



శంషాబాద్: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా బుధవారం జిమ్స్‌లో హోమియోపతి మెడికల్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, షాద్‌నగర్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదానం నిర్వహించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రిన్సిపాల్ ధోలే అన్నారు. ఈ సందర్భంగా సుమారు 88 మంది డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ ప్రవాస్, డాక్టర్ శ్రీకాంత్ తదితరులున్నారు.

రక్తదాతలకు సత్కారం

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి ఆదర్శనగర్ కమ్యూనిటీహాల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. 25సార్లు రక్తదానం చేసిన వారికి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్, ఉర్దూ యూనివర్సిటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రియాజ్‌లు మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రజల్ని చైతన్యపరచడంతోపాటు రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మల్లారెడ్డి, జీవీ రావు, జనార్దన్, అమ్మయ్య చౌదరి, మహేష్‌రెడ్డి, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ పర్యటన

శేరిలింగంపల్లి: గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల హుడా కాలనీ, నవోదయ కాలనీల్లో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి బుధవారం పర్యటించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీరు, మురుగు నిల్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కాలనీ, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నవోదయ కాలనీ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు జలేందర్‌రెడ్డి, రంజిత్, పూరి, భరత్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బండి సంజయ్‌ను కలిసిన రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.రవి కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసినందుకు సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లిలో బీజేపీ గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.

సృష్టి ప్రోగ్రాంకి యశశ్రీ ఎంపిక

రాయదుర్గం: పూణె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ టెక్నాలజీ అండర్ గ్రాడ్యుయేట్ యశశ్రీ ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్‌లోని ఐహబ్ డేటా స్పాన్సర్ చేసిన సృష్టి ఇంటర్న్‌షిప్ స్కాలర్‌షిప్‌ను గెలుచుకుంది. ఐ హబ్ డేటా ద్వారా సమ్మర్ రీసెర్చ్ ఇంటర్న్‌షిప్ ఆన్ టెక్నలాజికల్ ఇన్నోవేషన్స్ (సృష్టి) ప్రోగ్రాం కింద ఐహబ్ డేటా అకడమిక్, రీసెర్చ్ స్కిల్స్‌ను మెరుగుపర్చటానికి దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ అండర్ గ్రాడ్యుయేట్ లనుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. అందులో అత్యుత్తమ ప్రతిభ చాటిన వారిని ఎంపిక చేశారు.

'నీట్'లో రాణించిన గురుకుల విద్యార్థులు

రాయదుర్గం: 'నీట్'లో గౌలిదొడ్డి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు తమ సత్తా చాటారు. బాలికల కళాశాలలో 80 మంది పరీక్షలు రాశారు. జి సంధ్యకు ఆలిండియాలో 90వ ర్యాంకు, పి ఝాన్సీ ఆలిండియా ర్యాంకు 10,683 సాధించారని ప్రిన్సిపల్ శారద తెలిపారు.

బాలుర కళాశాలలో..

గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు చేతన్ కుమార్ 511 మార్కులతో 3,789 ర్యాంకు, ఆర్ జైపాల్ 505 మార్కులతో 803వ ర్యాంకు, ఎంహర్షవర్ధన్ 451 మార్కులతో 1955 ర్యాంకు సాధించారని ప్రిన్సిపల్ వి పాపారావు, వైస్ ప్రిన్సిపల్ గణేష్ పేర్కొన్నారు.

పోతరాజుల కరపత్రం ఆవిష్కరణ



గోల్కొండ: పోతరాజుల విన్యాసాలు, ఫీంఘుకారాలే బోనాల ఉత్సవాలకు హైలెట్ అని గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి వృత్తిపని సంఘం అధ్యక్షులు బొమ్మల సాయిబాబాచారి అన్నారు. గోల్కొండ కోట అమ్మవారి ఆషాడ మాస బోనాల జాతర పోతరాజుల కరపత్రాన్ని బుధవారం రిసాల బజార్‌లో ఆయన పోతరాజు తల్వార్ శివతో కలిసి ఆవిష్కరించారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

రాజేంద్రనగర్: ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్యారోగ్య దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్‌పల్లిలోని సామ భూపాల్‌రెడ్డి గార్డెన్‌లో గర్భిణీస్త్రీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాతాశిశు సంరక్షణకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రారంభించిన కేసీఆర్ కిట్ సూపర్ హిట్ కాగా.. ఇదే స్ఫూర్తితో కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లకు రూపకల్పన చేశారన్నారు. -మాతా శిశు సంరక్షణలో న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్ల పథకాన్ని దేశంలో ఎక్కడా లేనట్లుగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని కొనియాడారు.

- ఈ న్యూట్రిషన్‌కిట్‌లో ప్రోటీన్స్, మినరల్స్, విటమిన్స్‌లను పోషకాహారం ద్వారా అందించి రక్తహీనత తగ్గించడం, హిమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రీషన్ కిట్ల లక్ష్యం. ఇందులో భాగంగా ఒక్కోకిట్‌కు రూ.2 వేలతో రూపొందించి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు.



వైద్య సిబ్బందికి సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

- 13–27 వారాల మధ్య జరిగే రెండో ఏఎన్‌సీ చెకప్ సమయంలో ఒకసారి, 28–34 వారాల మధ్య చేసే మూడో ఏఎన్‌సీ చెకప్ సమయంలో రెండోసారి ఈ కిట్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏఎన్‌ఎంలకు పీపీకిట్లు, పేషెంట్లకు అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంటున్నాయన్నారు.
- మగశిశువు పుడితే రూ.12 వేలు, ఆడశిశువు పుడితే రూ.13 వేల రూపాయలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలు, అమ్మఒడి లాంటి పథకాలకు శ్రీకారం చుట్టి మహిళల ఆరోగ్యం కోసం పెద్దపీట వేస్తుందన్నారు.
- ప్రజలకు వైద్యం విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందేలా సేవలందిస్తున్నామని సీఎంఆర్‌ఎఫ్ పథకంతో ఆర్థిక భరోసా కల్పిస్తున్నామన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు మహేష్, అత్తాపూర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు వనం శ్రీరామ్‌రెడ్డి, రగడంపల్లి శ్రావణ్, బంగి శ్రీను తదితరులున్నారు.

తాగునీటి పైపులైన్ పనుల పరిశీలన

అత్తాపూర్: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు వాటికి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతాగౌరీశంకర్ అన్నారు. బుధవారం తేజస్వీనగర్ కాలనీలో జరుగుతున్న తాగునీటి పైపులైన్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా.. కనీసం ఇప్పటి దాకా తాగునీటి పైపులైన్‌లు లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. తాగునీటి సమస్యలపై అధికారులతో చర్చించి నూతన పైపులైన్‌లను మంజూరు చేయించామన్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. బీజేపీ నాయకులు స్టార్ చిన్న, బస్తీవాసులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ మోండ్ర సంగీతాగౌరీశంకర్

నూతన మోటర్ వెహికల్ చట్టాలతో మోయలేని భారం

బండ్లగూడ: కేంద్ర ప్రభుత్వం నూతన మోటర్ వెహికల్ చట్టాన్ని తీసుకొచ్చి కార్మికులు, ఓనర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మయ్య అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కిస్మత్‌పూర్ బీఈడీ కళాశాలలో నిర్వహిస్తున్న ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్క్‌షాప్‌లో జెండాను ఆవిష్కరించారు. ఈ వర్క్‌షాప్‌ను రెండురోజుల పాటు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. లక్ష్మయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో 20 లక్షల మందికిపైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారన్నారు. అప్పులు చేసి వాహనాలు కొనుగోలు చేసి నడుపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం 2019లలో మోటర్ వెహికల్ వాహన చట్టాన్ని అమలు చేసి దేశంలో ఉన్న రవాణారంగాలను బడా పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేసిందని ఆరోపించారు. రోడ్లు మొత్తం ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పి టోల్‌గేట్ల పేరుతో పేద ప్రజలపైన భారాన్ని మోపుతుందని ఇది సరికాదన్నారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్, రాష్ట్ర కమిటీ సభ్యులు, రంగారెడ్డి జిల్లా ఫెడరేషన్ అధ్యక్షులు రాములు, సీఐటీయూ నాయకులు ప్రవీణ్‌కుమార్, భాస్కర్, ఎస్.జంగయ్య తదితరలున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం

కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

గోల్కొండ: గోల్కొండ ఏరియా ఆస్పత్రి కార్పొరేట్ ఆస్పత్రికి దీటుగా సేవలందిస్తోందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో బుధవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అంచలంచెలుగా గోల్కొండ ఏరియా ఆస్పత్రి అభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసి కూడా గోల్కొండ ఏరియా ఆస్పత్రి అభివృద్ధికి ఎంతో చొరవ చూపి ఎంపి లాడ్ నిధులు కేటాయించారని ఆయన అన్నారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఈ ఆస్పత్రి నగరంలోనే నెం.1 ఏరియా ఆస్పత్రిగా రూపుదిద్దుకుందని ఆయన అన్నారు. దీనికి తోడు ఈ ఆస్పత్రి గత నెలలోనే కాయకల్ప అవార్డును కూడా గెలుచుకుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి ఇన్‌పేషంట్లకు పండ్లు, బ్రెడ్‌లు అందించారు. అనంతరం అత్యుత్తమ సేవలు అందించిన వైద్యులు డాక్టర్ విక్రమ్, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్‌ఎంఓ డాక్టర్ రవూఫ్ ఉద్దీన్, స్టాఫ్ నర్స్ సంపూర్ణకు ఉత్తమ సేవా ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్ తదితరులున్నారు.



స్టాఫ్‌నర్స్ సంపూర్ణకు ప్రశంసా పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కౌసర్

పోలీస్ అకాడమీకి సందర్శించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



మాట్లాడుతున్న అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య

సాక్షి ఫోకస్

బండ్లగూడ: రాజాబహదూర్ వెంకటరామిరెడ్డి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోలీస్ శాఖపై అవగాహన కల్పించేందుకు రెండు రోజుల అకాడమీ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. రాణిరుద్రమదేవి సమావేశ మందిరంలో మొయినాబాద్ మండలం ఐదు జిల్లా పరిషత్, సాంఘిక సంక్షేమ పాఠశాలలు (బాకారం, హిమాయత్‌నగర్, అజీజ్‌నగర్, కనకమామిడి, చిలుకూరు)కు చెందిన 214 మంది విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదటగా విద్యార్థుల కోసం పోలీసు శిక్షణ, వృత్తికి సంబంధించిన లఘుచిత్రాలు ప్రదర్శించి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. అకాడమీ డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ.. అకాడమీలో మెరుగైన వసతులకు ఎన్నో రూపకల్పనలు చేస్తూ.. రాబోయే ఎస్సై శిక్షణార్థుల కోసం సన్నద్ధమవుతున్నామని తెలిపారు. ట్రైనీల ఫిట్‌నెస్ కోసం అకాడమీలో బీచ్ వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్‌పిచ్, రిలే ఈవెంట్‌లను ఏర్పాటు చేశామన్నారు. సెలవులు, ఆదివారాల్లోనూ.. విద్యార్థులు అకాడమీకి వచ్చి తమకు ఇష్టమైన ఆటలను ఆడుకోవాలని సూచించారు. జాయింట్ డైరెక్టర్ డాక్టర్ నవీన్‌కుమార్, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ అనసూయ, రాఘవరావు, జానకి షర్మిల, అసిస్టెంట్ డైరెక్టర్లు రమణ, భూపాల్, శ్రీనివాస్, శ్రీదేవి, సతీష్‌కుమార్, శ్రీనివాస్‌రావు, శ్రీధర్‌రాజ, ఉపాధ్యాయులు మెహరున్నీసా, యాదగిరి, ఆదిబాబు, ధనలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్షరాభ్యాసం



గచ్చిబౌలి: గచ్చిబౌలిలోని ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. బుధవారం పాఠశాలలో చేరిన పిల్లలకు ఉపాధ్యాయులు అక్షరాలు దిద్దించారు. టీచర్లు శైలజ, స్వర్ణలత, రజనీ, వెంకటేశ్వరమ్మ, అమర్‌నాథ్ గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిసరాలు అధ్వానం



గోల్కొండ: వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు మళ్ళీ తెరుచుకున్నాయి. షరా మామూలే అన్నట్లు విద్యార్థులకు మాత్రం పాఠశాల మెయిన్ గేట్ల ముందున్న మట్టి, చెత్త కుప్పలు స్వాగతం పలికాయి. గోల్కొండ, టోలిచౌకి, కార్వాన్ డివిజన్లలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన గేట్ల ముందు కుప్పలు, తెప్పలు వ్యర్థాలు పడి వుంటున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాఠశాలల ప్రధాన గేట్ల ముందు వాహనాలు, తోపుడు బండ్లు నిలిచి ఉంటున్నాయి. దీంతో పాఠశాల లోపలికి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. మరోవైపు డ్రైనేజీ తవ్వకాల సందర్భంగా తవ్విన మట్టిని బడాబజార్‌లోని గోల్కొండ ప్రభుత్వ పాఠశాల ముందు పడి వున్నాయి.

అమ్మవారి హుండీ లెక్కింపు

గోల్కొండ: గోల్కొండ శ్రీ జగదాంబిక అమ్మవార్ల హుండీని బుధవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరాజు పర్యవేక్షణలో ఈ హుండీ లెక్కింపు జరిగింది. మొత్తం రూ. 45,301 ఆదాయం వచ్చినట్లు ఈఓ శ్రీనివాసరాజు తెలిపారు. ఈ లెక్కింపులో అమ్మవారి వృత్తి పని సంఘం అధ్యక్షులు సాయిబాబాచారి, శ్రీ మహంకాళి ఆలయ పూజారి బి. సురేష్ చారి తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న అడ్మిషన్లు




అడ్మిషన్ ఇస్తున్న అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిప్రసాద్

అత్తాపూర్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోందని అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిప్రసాద్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం 46 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్లు తీసుకున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యను అందించడంతో పాటు కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా రాష్ట్రప్రభుత్వం మిక్కిలి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు తీసుకునేందుకు ముందుకు రావాలని ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యార్థులను తీర్చిదిద్దుతూ.. ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి అక్షయపాత్ర ద్వారా మధ్యాహ్న భోజనం అందిస్తున్నామన్నారు. అక్షయ పాత్ర సంస్థ అందించే మధ్యాహ్న భోజనం సమతుల్య ఆహారాన్ని అందించడంతో విద్యార్థులు సంతృప్తిగా భోజనం చేస్తున్నారన్నారు. 450 మంది విద్యార్థులకు పైగా ఉన్న పాఠశాలకు అదనపు తరగతి గదులను సమకూర్చాలన్నారు. ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, మీనాకుమారి, జ్యోతి, సరళ, వీరయ్య, జకీరాబేగం, లింగరాజు, రోజారాణి, బాబు, లత, ఆజామ్‌అలీ తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎమ్మెల్యే గాంధీని కలిసిన టీఎన్‌జీఓ కాలనీవాసులు

రాయదుర్గం: టీఎన్‌జీఓ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే గాంధీని కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు బుధవారం కలిశారు. కాలనీలోని సంక్షేమ సంఘం భవనం మరమ్మతులు, నీటి పన్నుల తగ్గింపు, చెరువు సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులను చేయాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. బీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు అనంతయ్య, కార్యదర్శి పి ప్రతాప్‌రెడ్డి, వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు విశ్వనాథ్, కార్యదర్శి నారాయణరెడ్డి, నాయకులు రాజేందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీని కలిసి పుష్పగుచ్ఛం అందిస్తున్న కాలనీ సంఘం ప్రతినిధులు

సైబరాబాద్ కమిషనరేట్‌లో ఓపెన్ హౌస్ విజిట్



రాయదుర్గం: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రత్యేక ఓపెన్ హౌజ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబరాబాద్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఆదేశాలపై విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ నితికాపంత్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులను ప్రత్యేక వాహనాలలో సైబరాబాద్ కమిషనరేట్‌కు రప్పించి వీడియో చిత్ర ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ ఇన్‌స్పెక్టర్ వేణుమాధవ్ మాట్లాడుతూ ఓపెన్ హౌజ్ విజిట్‌లో భాగంగా 300 మంది విద్యార్థినులకు పలు అంశాలను వివరించామన్నారు. పోక్సో చట్టం, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, బాలమిత్ర వంటి అంశాలను తెలియజేశామన్నారు. కార్యక్రమంలో విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం, విమెన్ పీఎస్ ఇన్‌స్పెక్టర్ సునీత, భరోసా కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలయ పైకప్పు పనులు ప్రారంభం



చాంద్రాయణగుట్ట: చాంద్రాయణగుట్ట న్యూ ఇంద్రానగర్‌లోని సేతుగంగా హనుమాన్ దేవాలయం ఆలయ పైకప్పు పనులను టీపీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి పర్వతాల రాజేందర్ బుధవారం ప్రారంభించారు. బస్తీ వాసులు సొంతంగా ఆలయాన్ని నిర్మించుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉరుకులు, పరుగుల దైనందిన జీవితంలో ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు యాదయ్య, రాజు, శ్రీహరి, అంజయ్య, మురళీకృష్ణ, గౌరీ శంకర్, చంద్రశేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ మార్పునకు కృషి చేయాలి



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

శేరిలింగంపల్లి: అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లిలో చెగువేరా జయంతిని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు (కెవిఎల్) మాట్లాడుతూ చెగువేరా పోరాట స్ఫూర్తిని యువత, విద్యార్థి లోకం ఆదర్శంగా తీసుకొని సమాజ మార్పుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా చెగువేరా జీవితం- పోరాటంపై వ్యాసరచన, చెస్ పోటీలను నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రామాచారి, ఏఐపీఎస్‌ఓ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తిప్పర్తి మహేష్, రవికిషోర్, నాయకులు కె.కృష్ణ, భిక్షపతి గౌడ్, కృష్ణయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు, సిబ్బంది సేవలు ఎనలేనివి

యాకుత్‌పురా: కోవిడ్ క్లిష్టమైన సమయంలో వైద్యులు, సిబ్బంది అందించిన సేవలు అభినందనీయమని యాకుత్‌పురా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం యాకుత్‌పురా అల్ ఉస్నా ఫంక్షన్ హాల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ, కార్పొరేటర్‌తో కలిసి విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందిని ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

బండ్లగూడ: సాంగ సపరివార సమేత మహాకాళేశ్వర, భుజలి మహంకాళి అమ్మవారి జీర్ణోద్ధరణ పూర్వక ప్రతిష్ఠ మహాకుంభాభిషేక మహోత్సవాలు బుధవారం ముగిశాయి. హంపీ విరూపాక్ష విద్యారణ్య మహాపీఠాధిపతి విద్యారణ్య భారతీ మహాస్వామి మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ మహోత్సవాలను నిర్వహించారు. గతంలో ఉన్న పురాతన దేవాలయాన్ని అధునాతన పద్ధతిలో ప్రజల సౌకర్యార్థం పునర్నిర్మించారు. నిర్మాణ పనులు పూర్తి కావడంతో మూడు రోజుల పాటు మహోత్సవాలను నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టారు. ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్పొరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, తూర్ల వీరేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, వేణుగౌడ్, సత్యనారాయణగౌడ్, కె.యాదయ్య, ప్రేమ్‌గౌడ్, రఘురాజ్‌గౌడ్, శేఖర్‌బాబుయాదవ్, యాదయ్యగౌడ్, మహాలింగంగౌడ్, పాపయ్యయాదవ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

మణికొండ: నార్సింగి మార్కెట్ రోడ్డులో నిర్మించిన గండమ్మ, పోచమ్మ దేవాలయాల్లో సోమవారం ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు బుధవారం ముగిశాయి. మూడురోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం బుధవారం విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రాణప్రతిష్ఠ, తొలిపూజ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్లు ఆర్.ఆదిత్యరెడ్డి, నరేష్, నాయకులు గోపాలగణేష్, కిరణ్‌కుమార్, వినోద్‌కుమార్ తదితరులున్నారు.



ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులు

ప్రతిష్ఠాపనోత్సవాల్లో పాల్గొన్న నేతలు..

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్‌పల్లిలో నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. గత మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ సాయినాథ స్వామి, గణపతి, దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా నిర్వహించారు. ఉప్పర్‌పల్లి వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఇంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, సామ రాజ్‌పాల్‌రెడ్డి, సామ ఇంద్రపాల్‌రెడ్డి, కార్పొరేటర్ అర్చనాజయప్రకాష్, పోరెడ్డి ధర్మారెడ్డి, పలువుచెరువు మహేష్, సాయిమాలిక్, మజ్జిగ నరేష్‌యాదవ్, పచ్చ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న కార్తీక్‌రెడ్డి తదితరులు



మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



అమ్మవారిని దర్శించుకున్న నాయకులు